# కంటివెలుగు కార్యక్రమములో

## సిబ్బందికి తలెత్తే సందేహాలు మరియు వాటికి సమాధానాలు

1. కంటివెలుగు కార్యక్రమంలో రోజుకు ఎంత మంది జనాభాను పరీక్షించాలి?

– రోజుకు గ్రామీణ ప్రాంతాలలో 300 మంది మరియు పట్టణ ప్రాంతాలలో 400 మందిని పరీక్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము

2. కంటివెలుగు కార్యక్రమంలో ఎప్పటినుండి ఎప్పటివరకు నిర్ణయించిన ప్రాంతాలలో క్యాంపులు నిర్వహిస్తారు?

– రెగ్యులర్ కంటివెలుగు క్యాంపు సమయాలు ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు. ఎట్టి పరిస్థితుల్లోనూ సాయంత్రం 4 గంటలలోపు శిబిరాన్ని మూసివేయకూడదు.

3. కంటివెలుగు క్యాంపు లో ఏ వయస్సు వారిని పరీక్షించాలి?

– 18 సం.ల పైబడిన వారిని పరీక్షిస్తారు.

4. కంటివెలుగు టీం సభ్యులకు వాహనం సమకూర్చబడుతుందా?

– శాశ్వత టీం సభ్యుల కోసం వాహనం సమకూర్చబడుతుంది. స్థలం అందుబాటులో ఉంటే, ఇతర జట్టు సభ్యులు కూడా ప్రయాణించవచ్చు. బస చేసే స్థలంలో వాహనం నిలుపబడి ఉంటుంది.

5. వాహనం అన్ని రోజులలో లేదా కంటివెలుగు క్యాంపు రోజులలో ఉపయోగించబడుతుందా?

– మార్గదర్శకాల ప్రకారం ఇది DM&HO నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది

6. కంటివెలుగు క్యాంపు స్థానాన్ని మార్చవచ్చా?

– లేదు, ఎట్టి పరిస్థితుల్లో కూడా మార్చకూడదు.

7. కంటివెలుగు క్యాంపు సమయంలో AR యంత్రం పనిచేయకపోతే ఏమి చేయాలి?

– క్యాంప్ మెడికల్ ఆఫీసర్ ఏఆర్ మెషిన్ పని చేస్తుందో లేదో తనిఖీ చేయాలి. ఏదైనా సమస్య ఉన్నట్లయితే, తను వెంటనే DMHO/Dy DMHOకి తెలియజేయాలి మరియు వారు బఫర్ స్టాక్ నుండి AR మెషిన్ ను ఏర్పాటు చేస్తారు.

8. ట్రయిల్ ఫ్రేమ్ పగిలిపోతే ఏం చేయాలి?

– అందుబాటులో ఉన్న బఫర్ స్టాక్ నుండి వెంటనే భర్తీ చేయాలి మరియు మరమ్మత్తు లేదా భర్తీ కోసం DMHOకి తెలియజేయాలి.

9. ఎన్ని రకాల స్నెల్లెన్ చార్ట్ లు అందుబాటులో ఉన్నాయి?

– 3 రకాల స్నెల్లెన్ చార్ట్ లు సరఫరా చేయబడ్డాయి. టేబుల్-2 వద్ద ASHA 3 మీటర్ల స్నెల్లెన్ చార్ట్ తో మరియు టేబుల్-4 వద్ద 6 మీటర్ల స్నెల్లెన్ చార్ట్ తో అంచనా వేస్తారు. స్నెల్లెన్ చార్ట్ టంబ్లింగ్ E లేదా C మరియు ఆల్ఫాబెట్ తో మరియు దగ్గర చూపు చార్టులు ఉంటాయి.

10. కంటి స్క్రీనింగ్ కోసం కనీస సమయం ఎంత?

– 2-3 నిమిషాలు

11. బహిరంగ ప్రదేశంలో కంటివెలుగు క్యాంపు నిర్వహించవచ్చా?

– వెయిటింగ్ ఏరియా మినహా, అన్ని టేబుల్స్ బాగా గాలి మరియు వెలుతురు ఉండే ప్రదేశంతో తలుపులు ఉన్న గదులలో ఉండాలి

12. మన లక్ష్యం కంటే కొంచెం ఎక్కువ మందిని ఒక రోజులో పరీక్షించవచ్చా?

– అవును, పరీక్షించవచ్చు కానీ నాణ్యత విషయంలో రాజీపడకూడదు.

13. ఒకే రోజు శిబిరానికి ఎక్కువమంది (500 మందికి పైగా) హాజరైతే ఏం చేయాలి?

– కంటివెలుగు క్యాంపు లో అధిక రద్దీ లేకుండా ప్రణాళిక తయారుచేసుకోవాలి. సంబంధిత PHC వైద్యాధికారి, ANM, ASHA, పంచాయితీ సెక్రటరీ/ మున్సిపల్ చైర్మన్ అవసరమైన ఏర్పాట్లు చేయాలి

14. కంటివెలుగు క్యాంపు లో పాల్గోనే సిబ్బందికి లంచ్ మరియు స్నాక్స్ కోసం ఏ ఏర్పాట్లు చేస్తారు?

– మధ్యాహ్న భోజనం మరియు 2 సార్లు Snacks, త్రాగునీటి సౌకర్యాన్ని కంటివెలుగు క్యాంపు లో పాల్గోనే సిబ్బందికి మాత్రమే PHC మెడికల్ ఆఫీసర్ కంటివెలుగు క్యాంపు ఏర్పాటు బడ్జెట్ నుండి అందిస్తారు

15. సమీప దృష్టి మరియు దూర దృష్టికి సాధారణ విలువలు ఏమిటి?

– ఆశా వద్ద గల దూరదృష్టిలో స్నెల్లెన్ చార్ట్ లో 6/12 మరియు సమీప దృష్టి N8 సాధారణం

16. దూర దృష్టి/సమీప దృష్టి అంచనా కోసం ముందుగా ఏ కంటిని తనిఖీ చేయాలి?

– ముందుగా ఏదైనా కంటిని తనిఖీ చేయవచ్చు కానీ కుడి కంటిని పరీక్షించడం ఉత్తమం.

17. ప్రాథమిక కంటి స్క్రీనింగ్ పరీక్షను ఎవరు అంచనా వేయాలి?

– ఆశా కార్యకర్త

18. మందులు ఎవరు పంపిణీ చేయాలి?

– వైద్యాధికారి

19. ట్యాబ్ లలో డేటాను ఎవరు నమోదు చేయాలి?

– టేబుల్–3 వద్ద ANM మరియు టేబుల్–5 వద్ద కంటివెలుగు DEO నమోదు చేయాలి.

20. ఆధార్ లేదా రేషన్ కార్డు వివరాలను సేకరించడం తప్పనిసరా?

– అవును, తప్పనిసరి.

21. శిబిరాలకు ఎలాంటి మెటీరియల్ అందజేస్తారు?

– శిబిరానికి అవసరమైన స్నెల్లెన్స్ చార్ట్, టేప్, పెన్ టార్చ్ లైట్, IEC మెటీరియల్ తో పాటు సైనేజ్ లు, ట్రయల్ లెన్స్ బాక్స్, AR మెషిన్, మందులు, కళ్ళద్దాలు, చూసుకోవడానికి అద్దము మరియు కిట్ బ్యాగ్ మొదలైనవి అందించబడతాయి.

22. విజువల్ ఆక్యూటీని ఒకవేళ వ్యక్తికి కళ్ళజోడు ఉంటే, కళ్ళజోడుతో కొలుస్తారా లేక కళ్ళజోడు లేకుండా కొలుస్తారా?

– రెండు పద్ధతులలో ఏదైనా

23. టేబుల్ 2 వద్ద సమీప దృష్టి అంచనా సమయంలో చార్ట్ నుండి ఎంత దూరం నిర్వహించాలి?

– 30 – 40 సెం.మీ.

24. వైద్యాధికారి కంటికి సంబంధించిన ఏ పరీక్షలు నిర్వహిస్తారు?

– కంటిశుక్లం, మెల్లకన్ను, టెరీజియం, ఏదైనా మందులు వాడుతున్నారా లేదా శస్త్రచికిత్స జరిగిందా వంటి ఏదైనా అసాధారణత కోసం పరీక్షిస్తారు మరియు Seroids అవసరం ఉన్నవారిని గుర్తించి ఇవ్వగలరు.

25. కంటి పరీక్ష కోసం ఏ రకమైన టార్చ్ ఉపయోగించాలి?

– పెన్ టార్చ్ మాత్రమే

26. కంటివెలుగు క్యాంపు స్థలంలో ఏ రకమైన మందులు పంపిణీ చేయబడతాయి?

– ఆంటిబయాటిక్ కళ్ళ చుక్కల మందులు / ఆయింట్ మెంట్, విటమిన్–ఎ మాత్రలు, పారసిటమాల్ మాత్రలు, బి–కాంప్లెక్స్ మాత్రలు, ఆంటి–ఇన్ఫ్లమేటరి కళ్ళ చుక్కల మందులు/మాత్రలు, కంటి లుబ్రికెంట్ లు, స్టెరాయిడ్ కంటి చుక్కల మందులు.

27. ఒకవేళ, రోగికి టేబుల్ 2&3లో ఎలాంటి సమస్య లేకుంటే, టేబుల్ 4లో AR & ట్రయల్ లెన్స్ తో తనిఖీ చేయాలా?

– అవసరం లేదు

28. ట్రైల్ లెన్స్ బాక్స్ మరియు AR మెషీన్ ని ఎలా తీసుకెళ్లాలి?

– టార్చ్, చార్ట్ లు, టేప్, కళ్ళద్దాలు మరియు ట్రయిల్ బాక్స్ వంటి వస్తువులు ఒక బ్యాగ్ లో అందించబడుతాయి. ఈ బ్యాగ్ మరియు AR మెషీన్ ను బృందం కోసం అందించిన వాహనంలో రవాణా చేయాలి.

29. పరికరాల భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారు?

– కంటివెలుగు క్యాంపుకు వైద్యాధికారి టీమ్ లీడర్, అతనే పరికరాల యొక్క భద్రతకు బాధ్యత వహిస్తాడు

30. కళ్లద్దాలు ఎవరు పంపిణీ చేస్తారు?

– టేబుల్ 5 వద్ద ANM

31. DEO గైర్హాజరైతే, ట్యాబ్–2లో డేటా ఎంట్రీని ఎవరు చేయాలి?

– MPHA(M)కి శిక్షణ ఇవ్వబడింది. DEOలు లేనప్పుడు వారి సేవలను వినియోగించుకోవాలి

32. కంటివెలుగు క్యాంపు ఏర్పాట్లు ఎవరు చేస్తారు?

– గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీ సెక్రటరీ మరియు పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్లు

33. క్యాంప్ సమయంలో మరియు ఎంట్రీ మధ్యలో ట్యాబ్ స్విచ్ ఆఫ్ అయితే లేక పనిచేయకపోతే ఏమి చేయాలి?

– వెంటనే డీఎం & హెచ్ఓ, డీడీఎంలకు సమాచారం అందించాలి. ఆప్ ని అన్–ఇన్ స్టాల్ చేయవద్దు. అలా చేస్తే అంతకుముందు నమోదు చేసిన సమాచారం పోయే అవకాశం ఉంటుంది.

34. నమోదు చేసిన వెంటనే సమాచారం సింక్ అవుతుందా? సింక్ కాకపోతే ఏమి చేయాలి?

– డేటా సింక్ అవడం అనేది నెట్ వర్క్ పై ఆధారపడి ఉంటుంది. ఆఫ్లైన్ మోడ్ లో కూడా డేటా ట్యాబ్ లో నిల్వ చేయబడుతుంది మరియు నెట్ కి కనెక్ట్ అయిన తర్వాత, డేటా దానంతట అదే సింక్ అవుతుంది.

35. లబ్దిదారుడు ఇప్పటికే అద్దాలు వాడుతూ ఉంటే మరియు అద్దాలు మార్చాల్సిన అవసరం లేకుంటే, ఆ సందర్భంలో, మనం అద్దాలు పంపిణీ చేయాలా, వద్దా?

అవును, పంపిణీ చేయాలి.

36. ప్రిస్క్రిప్షన్ అద్దాలు తీసుకోవడానికి గ్రామంలో అందుబాటులో లేకపోతే, ఏమి చేయాలి?

– వ్యక్తిని ఫోన్ నెంబరు ఆధారంగా గుర్తించి అద్దాలను పంపిణీ చేయాలి.

37. రోగి తీవ్రమైన కంటి సమస్యలను కలిగి ఉంటే ఏమి చేయాలి?

– నేత్ర వైద్య నిపుణుడు అందుబాటులో ఉన్న సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించాలని సలహా ఇవ్వాలి.

38. PHC టీం పేరు ఏమిటి మరియు నేను దానిని ఎలా పొందగలను?

A. మీరు కంటి వెలుగు మాస్టర్స్ టీమ్ లేదా క్యాంప్ మాస్టర్ కింద PHC లాగిన్ నుండి టీం పేరును పొందవచ్చు.

39. నేను నా పాస్వర్డ్ ను మరచిపోయినట్లయితే మరియు నేను నా పాస్వర్డ్ ను ఎలా రీసెట్ చేయాలి?

A. సంబంధిత PHC మెడికల్ ఆఫీసర్ లేదా DDMని సంప్రదించాలి లేదా ciotelangana@gmail.com పాస్ వర్డ్ రీసెట్ కోసం మెయిల్ చేయవచ్చు.

40. నేను మొబైల్ కి OTP పొందలేకపోయాను, నేను ఏమి చేయాలి?

A. దయచేసి మొబైల్లో నెట్ వర్క్ ని తనిఖీ చేయాలి. మునిసిపల్ కాని ప్రదేశాలలో మొబైల్ నంబర్ తో ధృవీకరించడం తప్పనిసరి కాదు. అయితే మునిసిపల్ ప్రాంతాలలో మొబైల్ నంబర్ తో ధృవీకరించడం తప్పనిసరి.

41. ఇంటర్నెట్ సమస్య ఉండి, సర్వర్ కి డేటాను లోడ్ చేయలేకపోతే ఏమి చేయాలి?

A. దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, రోజులో ఎప్పుడైనా నెట్ వర్క్ అందుబాటులో ఉంటే, డేటా దానంతట అదే సింక్ అవుతుంది. మీరు మొదట లబ్దిదారు రికార్డును సింక్ చేయాలి.

42. శిబిరంలో కంటివెలుగు అప్లికేషన్ కు సంభందించిన ఏవైనా సమస్యలు తలెత్తితే నేను ఎవరిని సంప్రదించాలి?

A. PHC మెడికల్ ఆఫీసర్ లేదా DMHO కంటివెలుగు కంట్రోల్ రూమ్ ని సంప్రదించాలి లేదా మీరు ciotelangana@gmail.com కి మెయిల్ చేయవచ్చు.

43. నేను తప్పుగా డేటాను నమోదు చేస్తే ఏమి చేయాలి?

A. ప్రివ్యూ ఆప్షన్ ఉంటుంది, మీరు డేటాను సబ్ మిట్ చేసే ముందు ఒకసారి క్రాస్ చెక్ చేసుకోవాలి.

44. నమోదు చేసిన లబ్ధిదారుల వివరాలను నేను ఎక్కడ చూడగలను?

A. ఇది మెడికల్ ఆఫీసర్ మరియు కంటి స్క్రీనింగ్ మాడ్యూల్స్ క్రింద ఉన్న లబ్ధిదారుల ట్యాబ్ లో డేటా సింక్ కాకముందే కనిపిస్తుంది.

45. నేను కళ్లద్దాలపై QR కోడ్ని స్కాన్ చేయలేకపోతే ఏమి చేయాలి?

A. PHC వైద్యాధికారి లేదా DMHO కంటివెలుగు కంట్రోల్ రూమ్ ని సంప్రదించండి లేదా మీరు ciotelangana@gmail.com కి మెయిల్ చేయవచ్చు.

46. ప్రతి లబ్ధిదారుడి వివరాలను నమోదు చేసిన తర్వాత మేము డేటాను సింక్ చేయాలా?

A. అవసరం లేదు. మొదటి ఎంట్రీ డేటా మాత్రమే సింక్ చేయాలి. ఆపై మిగిలిన లబ్ధిదారుల డేటా ఆటోమేటిక్ గా సింక్ అవుతుంది.

47. ట్యాబ్ కు ఏదైనా జరిగితే, నమోదు చేసిన డేటా పోతుందా?

A. లేదు, డేటా ప్రతి 10 నిమిషాలకు ఒకసారి ఆటోమేటిక్ గా సింక్ అవుతుంది.

48. టీం పేరు మరియు టీం ID మధ్య తేడా ఏమిటి?

A. టీమ్ ఐడి అనేది టీమ్ ల కోసం కేటాయించబడిన ప్రత్యేక ID, ఇక్కడ టీమ్ పేరు టీమ్ యొక్క ఉపసమితి ఐడి